క్లుప్తంగా

విద్యార్థులకు అభినందన



ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో ప్రిన్సిపాల్ సంధ్య, ఉపాధ్యాయులు

డెంకాడ: రఘు ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం నిర్వహించిన వరల్డ్ స్పేస్ వీక్ సెలబ్రేషన్‌లో భాగంగా పాఠశాలల విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో అక్కివరం పంచాయతీ గొల్లపేట వద్ద గల మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. కె. నీహారిక, కేబీ ధనుష్, జి.స్వాతి విజేతలుగా నిలవడంతో పాఠశాల ప్రిన్సిపాల్ సీహెచ్ సంధ్య అభినందించారు.

పరిశ్రమల వైపు అడుగులు..



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న కాండేలా టెక్నాలజీస్ జీఎం పెనుమత్స

నెల్లిమర్ల రూరల్: ఇంజినీరింగ్ విద్యార్థులు పరిశ్రమల వైపు అడుగులు వేయాలని.. ఇందుకు అవసరమైన మెలకువలు పాటించాలని కాండేలా టెక్నాలజీస్ జనరల్ మేనేజర్ పెనుమత్స సీతారామ అన్నారు. మండలంలో టెక్కలి సెంచూరియన్ విశ్వ విద్యాలయాన్ని శనివారం సందర్శించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వీసీ ప్రశాంత్ మహంతి, రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యాలక్ష్మికి పంచామృతాభిషేకాలు



అమ్మవారికి అభిషేకం నిర్వహిస్తున్న అర్చకుడు

విజయనగరం రూరల్: మండలంలోని దుప్పాడ గంగానగర్ శ్రీ క్షేత్రమ్‌లో కొలువైన అష్టలక్ష్మీ సమేత ఐశ్వర్య వేంకటేశ్వరుని దేవాలయంలో విద్యాలక్ష్మి అమ్మవారికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు చామర్తి రమేష్ ఆచార్యులు, శ్రీనివాస్ రమేష్ ఆచార్యుల ఆధ్వర్యంలో అమ్మవారికి స్నపనం, పంచామృతాభిషేకాలు, అర్చనలు చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు దుర్గాబాలాజీ, ఉమాదేవి దంపతులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో మేలు



రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

విజయనగరం రూరల్: ప్రకృతి వ్యవసాయ విధానంలో సాగు చేయడం వల్ల ఎన్నో లాభాలున్నాయని మండల వ్యవసాయ అధికారి ఆర్‌టీఎల్ ప్రకాష్ అన్నారు. మండలంలోని కోరుకొండలో వ్యవసాయ శాస్త్రవేత్తలు ప్రకృతి వ్యవసాయంపై శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సంవత్సరం పొడవునా ఆదాయం వచ్చే విధానంపై వివరించారు. కార్యక్రమంలో ఎన్‌ఎఫ్‌ఏ నీలిమ, మెర్సి, శంకర్ రమేష్, మోడల్ మేకర్స్ ఎల్‌వన్ క్యాడర్లు, ఐసీఆర్పీలు, శాస్త్రవేత్తలు, తదితరులు పాల్గొన్నారు.

'సమాచార హక్కు చట్టం రోజు'గా పరిగణించాలి



సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ బాలాజీప్రసాద్

నెల్లిమర్ల: ప్రతి నెలా మూడో శుక్రవారాన్ని సమాచార హక్కు చట్టం రోజుగా పరిగణించాలని నగర పంచాయతీ కమిషనర్ పి. బాలాజీప్రసాద్ అన్నారు. సమాచార హక్కు చట్టం 18వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సమాచార హక్కు చట్టంపై నెల్లిమర్ల నగర పంచాయతీ కార్యాలయములో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్యాలయ ఆవరణలో సమాచార హక్కు చట్టం నోటీసు బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. సంబంధిత రిజిస్టర్లను పక్కాగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో మేనేజరు విశ్వేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలు మెచ్చేలా ప్రభుత్వ పాలన

- సంస్కరణలను ప్రజలకు వివరించండి
- ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు చేసిన మోసాలపై అవగాహన కల్పించాలి
- డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి



సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలన అన్ని వర్గాలూ మెచ్చేలా సాగుతోందని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. ముఖ్యమంత్రిగా మళ్లీ జగన్ మోహన్‌రెడ్డే కావాలని ప్రతిఒక్కరూ కోరుకుంటున్నారని తెలిపారు. శనివారం స్థానిక కంటోన్మెంట్ వద్ద ఉన్న వైఎస్సార్‌సీపీ జోనల్ కార్యాలయంలో వివిధ డివిజన్‌లకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలతో క్లస్టర్ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ నెల 11 నుంచి నెల రోజుల పాటు చేపట్టనున్న 'ఎందుకు ఆంధ్రాకి జగనే కావాలి' కార్యక్రమం పై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇంటింటికీ వెళ్లి గత టీడీపీ ప్రభుత్వానికి, ప్రస్తుత జగన్ మోహన్‌రెడ్డి పరిపాలనకు ఉన్న తేడాను ప్రజలకు వివరించడంతో పాటు ప్రజాభిప్రాయం తెలుసుకోవాలని సూచించారు. గత టీడీపీ పాలన మొత్తం అవినీతిమయమని, ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలన్నిటినీ చంద్రబాబు తుంగలో తొక్కారని గుర్తు చేశారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత మన ప్రభుత్వానికే దక్కుతుందని చెప్పారు. కరోనా వంటి విపత్కర పరిస్థితులు ఎదురైె, ఆర్థిక ఇబ్బందులు ఏర్పడినా.. సంక్షేమ పథకాల అమలును ముఖ్యమంత్రి జగనన్న ఏనాడూ ఆపలేదని గుర్తు చేశారు. విజయనగరం నియోజకవర్గంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమపాళ్లల్లో అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ నాలుగేళ్లలో నగర సుందరీకరణలో వచ్చిన మార్పులను గమనించాలన్నారు. ఏ సమయంలోనైనా కార్యకర్తలకు ఎటువంటి అవసరం



హాజరైన పార్టీ నాయకులు, కార్యకర్తలు

వచ్చినా నాయకత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అంతా కలిసి సమన్వయంతో ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జోనల్ ఇన్‌చార్జ్ డాక్టర్ వీఎస్ ప్రసాద్, పలువురు కార్పొరేటర్లు మాట్లాడగా... క్లస్టర్ అధ్యక్షులు, జోనల్ ఇన్‌చార్జ్‌లు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ శ్రేణులు మరింత కృషి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

- నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

నెల్లిమర్ల: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపు కోసం పార్టీ శ్రేణులు మరింత కృషి చేయాలని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. 'రాష్ట్రానికి జగనే మళ్లీ సీఎం ఎందుకు కావాలి' అనే కార్యక్రమంపై స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు తప్పు చేశాడు కాబట్టే జైలు శిక్ష అనుభవిస్తున్నాడన్నారు. చట్టం ఎవరికీ చుట్టం కాదని స్పష్టం చేశారు. టీడీపీ నాయకులు రోజుకో కార్యక్రమం చేపడుతున్నా.. ప్రజల నుంచి ఆశించిన స్పందన రావడం లేదన్నారు. ఆంధ్రాకు జగనన్న ఎందుకు కావాలి.. కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ శ్రేణులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వైఎస్సార్‌సీపీ హయాంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెప్పారు. దసరా నుంచి విశాఖ నుంచి పాలన సాగిస్తామనడం ముఖ్యమంత్రి చెప్పడం సామాన్య విషయం కాదన్నారు. త్వరలోనే విశాఖ నుంచి పాలన ప్రారంభమవుతుందని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ అంబళ్ల సుధారాణి, జెడ్పీటీసీ సభ్యుడు గదల సన్యాసినాయుడు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబళ్ల శ్రీరాములనాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు చనమల్లు వెంకటరమణ, వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ, సారిక వైకుంఠంనాయుడు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కనులపండువగా సీతారాముల కల్యాణం



దేవతామూర్తులకు పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

విజయనగరం రూరల్: మండలంలోని సారిక సమీపంలో ఉన్న ఆధ్యాత్మిక కేంద్రమైన రామనారాయణంలో సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని శనివారం కనులపండువగా నిర్వహించారు. పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రధాన అర్చకులు పీవీజీ చాణక్య, జీఎస్ హర్ష ఆధ్వర్యంలో ఉదయం 7 గంటలకు స్నపనం, పంచామృతాభిషేకం, సహస్రనామ కుంకుమార్చనలు చేపట్టారు. అనంతరం వేదమంత్రాల నడుమ సీతారాముల కల్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్‌సీఎస్ ట్రస్టీలు నారాయణం శ్రీనివాస్, నీరజవల్లి దంపతులు, రామయ్య, పద్మశ్రీ దంపతులు, మేనేజర్లు శ్రీనివాసరాజు, ఎంవీ రమణ, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ మేళా రేపు

విజయనగరం అర్బన్: పట్టణంలోని ఆర్‌కే డిగ్రీ కళాశాలలో ఈ నెల 9న ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ సృజన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మిరాకిల్ సాఫ్ట్‌వేర్ సిస్టమ్స్ కంపెనీ ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించి, అర్హులను ఉద్యోగాలకు ఎంపిక చేస్తారని పేర్కొన్నారు. 2021 నుంచి 2023 లోగా డిగ్రీ పాసైన అభ్యర్థులు అర్హులన్నారు.

వినతుల స్వీకరణ

విజయనగరం అర్బన్: ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డీవీజీ శంకరరావు జిల్లా పరిషత్ గెస్ట్‌హౌస్‌లో ఎస్పీ దీపిక, తదితర పలువురు జిల్లా అధికారులతో శనివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.

పుష్పాలంకరణలో శ్రీనివాసుడు

విజయనగరం టౌన్: పట్టణంలోని టీటీడీ కల్యాణ మంటపం ఆవరణలో కొలువైన వేంకటేశ్వరస్వామి శనివారం పుష్పాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకుడు పీవీ.నరసింహాచార్యులు ఆధ్వర్యంలో స్వామివారికి వేకువజాము నుంచి పంచామృతాలతో అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించి, తరించారు.

పార్టీని మరింత బలోపేతం చేయండి..

విజయనగరం: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సాగుతున్న ముఖ్యమంత్రి జగనన్న పాలనను ప్రజలకు వివరించి, పార్టీని మరింత బలోపేతం చేయాలని వైఎస్సార్‌సీపీ యువజన విభాగం నాయకుడు ఈశ్వర్ కౌశిక్ అన్నారు. నగరంలోని ఏడో డివిజన్‌లో గల ఏనుగుల తోటలో శనివారం రాత్రి నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రజలకు చేసిన సంక్షేమాన్ని , క్షేత్రస్థాయిలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకు వెళ్లాలన్నారు. కార్యక్రమంలో పార్టీ జోనల్ ఇన్‌చార్జి బోడసింగి ఈశ్వరరావు, ఏడో డివిజన్ నాయకులు పి. గోపి, తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన రహదారులను అభివృద్ధి చేస్తాం..

- డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి



బీటీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం: పైడితల్లి జాతర సమయానికల్లా నగరంలోని ప్రధాన రహదారులను అభివృద్ధి చేస్తామని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. ఈ మేరకు శనివారం స్థానిక అంబేడ్కర్ జంక్షన్ నుంచి మయూరి జంక్షన్ వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతమున్న నాలుగు లేన్ల రోడ్డును ఆరు లేన్లగా అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. పైడితల్లి జాతర సమయానికి ఎస్‌బీటీ రోడ్డు, అయ్యన్నపేట రోడ్డు, మయూరి రోడ్డు అభివృద్ధి పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. త్వరలోనే అంబటి సత్రం నుంచి కొత్తపేట రహదారికి టెండర్ల ప్రక్రియ కూడా చేపట్టనున్నట్లు చెప్పారు. మయూరి జంక్షన్ నుంచి అంబేడ్కర్ జంక్షన్ వరకు చేపడుతున్న విస్తరణ పనుల్లో భాగంగా రహదారి మధ్యలో డివైడర్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. 70 శాతం మేర డివైడర్ పనులు పూర్తికావచ్చాయన్నారు. బీటీ రోడ్డు నిర్మాణ పనులు కూడా త్వరగా పూర్తి చేస్తామని చెప్పారు. తాము అధికారం చేపట్టిన తర్వాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆశీస్సులతో మంత్రి బొత్స సత్యనారాయణ సహకారంతో నగరంలో అనేక అభివృద్ధి, మౌలిక సదుపాయాలను కల్పించామని గుర్తు చేశారు. అయ్యన్నపేట నుంచి పాలనగర్ రహదారిని వీఎంఆర్డీఏ నిధులతో.. మయూరి జంక్షన్ నుంచి అంబేడ్కర్ జంక్షన్ వరకు ఆర్‌అండ్‌బీ నిధులతోనూ రహదారులు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. జరుగుతున్న అభివృద్ధికి ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, వైఎస్సార్‌సీపీ నాయకులు జీవీ రంగారావు, రవిచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

మద్యం స్వాధీనం

విజయనగరం క్రైమ్: అక్రమంగా మద్యం రవాణా చేస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి ఎనిమిది మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామని ఎస్‌ఈబీ ఇన్‌స్పెక్టర్ పి.రామచంద్రరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విజయనగరం జిల్లా రూరల్ పరిధిలో గంట్యాడ మండలం పెనసాం గ్రామ సరిహద్దుల్లో ఎస్‌ఈబీ ఎస్సై వీఎల్.కరుణలత, హెచ్‌సీ వి.జగన్నాథం, సన్యాసిరావు తనిఖీలు చేపట్టగా, నిందితుడు పట్టుబడ్డాడని పేర్కొన్నారు.

రాయితీ రుణాలు సద్వినియోగం చేసుకోవాలి



అంబ్రాయిడింగ్ యూనిట్‌తో అధికారులు, ప్రజా ప్రతినిధులు

విజయనగరం రూరల్: కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న రాయితీ రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని విజయనగరం శాఖ ఇండియన్ బ్యాంక్ ప్రతినిధి చంద్రశేఖర్ అన్నారు. డీఆర్‌డీఏ - వైఎస్సార్ వెలుగు ఆధ్వర్యంలో మండలంలోని చెల్లూరు సచివాలయం పరిధిలో ఇద్దరు లబ్ధిదారులకు మంజూరైన కంప్యూటర్ అంబ్రాయిడింగ్ యూనిట్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, స్వయం సహాయక సంఘ మహిళలు స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేసుకోవడానికి ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ పథకం ద్వారా 35 శాతం రాయితీపై రుణాలు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. కనీసం రూ. లక్ష నుంచి రూ. 50 లక్షల వరకు రుణాలు మంజూర చేస్తామన్నారు. కార్యక్రమంలో బడుకొండపేట సర్పంచ్ ఎస్.సత్యనారాయణ, వెలుగు ఏపీఎం అప్పలస్వామి, సీసీ అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు అండగా చిన్న శ్రీను సోల్జర్స్



వృద్ధులకు దుప్పట్లు అందజేస్తున్న చిన్న సోల్జర్స్ అధ్యక్షురాలు మజ్జి సిరి సహస్ర

విజయనగరం రూరల్: వృద్ధులకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా చిన్న శ్రీను సోల్జర్స్ అండగా ఉంటుందని చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు మజ్జి సిరి సహస్ర అన్నారు. విజయనగరం మండల పరిధిలోని పినవేమలిలో గల ఏబీసీడీ వృద్ధాశ్రమం, రెడ్‌క్రాస్ వృద్ధాశ్రమాలకు చిన్న శ్రీను సోల్జర్స్ ఆధ్వర్యంలో శనివారం నిత్యావసర సరుకులు, మందులు, దుప్పట్లు, తలగడలు, కుర్చీలు, ఇతర వస్తువులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తోట వాసు, జాకీర్ హుస్సేన్, రామకృష్ణ, శ్రీనివాసరాజు, బంగారురాజు, హేమంత్, అప్పలనాయుడు, జగదీష్, జగన్, అభిరాం, మజ్జి ప్రసాద్, పతివాడ శంకరరావు, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

విశాఖ రాజధానితో పారిశ్రామికాభివృద్ధి

- డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

విజయనగరం: విశాఖ పరిపాలన రాజధానితో అధికంగా పెట్టుబడులు వస్తాయని, పారిశ్రామికంగా ఉత్తరాంధ్ర జిల్లాలు అభివృద్ధి చెందడానికి ఆస్కారం ఉంటుందని ఏపీ శాసనసభ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. నవంబర్ 26, 27, 28వ తేదీల్లో విజయనగరం జిల్లా కేంద్రంలోని లీ ప్యారడైజ్‌లో జరగనున్న క్రెడాయ్ విజయనగరం చాప్టర్ వారి నాలుగో ప్రాపర్టీ ఎక్స్‌పో ప్రదర్శనకు సంబంధించిన బ్రోచర్లను నగరంలోని ఓ ప్రైవేట్ హోటల్లో శనివారం ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా హాజరైన కోలగట్ల తొలుత జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ విజయనగరం సమీపంలో అంతర్జాతీయ విమానాశ్రయం రావడం వల్ల ఈ ప్రాంతం మరింతగా అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రస్తుతం నగరంలో అపార్ట్‌మెంట్ కల్చర్ పెరుగుతోందని, అందుకు తగ్గట్టుగా మంచి నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. వివిధ సంస్థలు ఒకే వేదిక మీదకు వచ్చే ఎక్స్‌పో - 23 కార్యక్రమం వంద శాతం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో క్రెడాయ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.సుబాష్‌చంద్రబోస్, జిల్లా చైర్మన్ పార్థసారథి, అధ్యక్షుడు సూర్యనారాయణరాజు, కార్యదర్శి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సమాజ స్థాపనే ధ్యేయం

- ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు



నెల్లిమర్ల రూరల్: బొప్పడాంలో మందుల కిట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు



పూసపాటిరేగ: సీహెచ్ అగ్రహారంలో జగనన్న ఆరోగ్య సురక్ష ఫైల్ అందజేస్తున్న ఎంపీడీఓ, తదితరులు

నెల్లిమర్ల రూరల్: సంక్షేమం, అభివృద్ధితో పాటు ఆరోగ్య సమాజ స్థాపనే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వేసిన అడుగులు సత్ఫలితాలు ఇస్తున్నాయని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని బొప్పడాం గ్రామంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య శిబిరాన్ని శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా శిబిరం వద్ద ఏర్పాటు చేసి హెల్ప్‌డెస్క్, ఓపీ రిజిస్ట్రేషన్, ఐటీ రూమ్, వైద్యుల కేటాయింపు, ల్యాబ్, వైఎస్సార్ ఆరోగ్యశ్రీ సహాయ కేంద్రం, వైద్యుల గదులు, మందులు ఇచ్చే కౌంటర్, పౌష్టికాహార స్టాల్, కంటి పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే బడ్డుకొండ మాట్లాడుతూ, జగనన్న ఆరోగ్యసురక్ష దేశానికే ఆదర్శమన్నారు. ఇంటి వద్దే ఏడు రకాల పరీక్షలు చేసి హెల్త్ ప్రొఫైల్‌లో వివరాలను నమోదు చేసి కేస్ షీట్లు తయారు చేయడం గొప్ప విషయమన్నారు. గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం కల సీఎం జగనన్నతో నెరవేరుతుందని చెప్పారు. శిబిరంలో మొత్తం 550 మంది వైద్య సేవలు వినియోగించుకున్నారు.

వైద్యుల తీరుపై అసంతృప్తి..

జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం సందర్శనలో భాగంగా ఎమ్మెల్యే బడ్డుకొండ స్థానిక పీహెచ్‌సీ వైద్యులతో మాట్లాడి సేవలపై ఆరా తీశారు. ఈ నేపథ్యంలో ఓపీ, మందుల పంపిణీ వివరాలను సక్రమంగా తెలియజేయకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుందని... క్షేత్ర స్థాయిలో కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత సంబంధిత వైద్యులపై ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అంబళ్ల సుధారాణి, జెడ్పీటీసీ సభ్యుడు గదల సన్యాసినాయుడు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబళ్ల శ్రీరాములనాయుడు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు చనమళ్ల వెంకటరమణ, టూరిజం బోర్డు రాష్ట్ర డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ, సారిక వైకుంఠం నాయుడు, సర్పంచ్ అంబళ్ల కిరణ్, ఎంపీటీసీ సభ్యుడు బొంతు పురుషోత్తం, తహసీల్దార్ ధర్మరాజు, ఎంపీడీఓ రామారావు, వైద్యులు సాయిరాం, నందిని పాల్గొన్నారు.

ప్రజారోగ్యమే మహాభాగ్యం

డెంకాడ: ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యమని భావించి ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఆరోగ్య సురక్ష శిబిరాలు నిర్వహిస్తున్నారని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని చింతలవలస-1 సచివాలయం పరిధిలో వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యసేవలు పొందిన రోగులకు ఎమ్మెల్యే చేతులమీదుగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు, వైస్ ఎంపీపీ పిన్నింటి తమ్మునాయుడు, జేసీఎస్ కన్వీనర్ సారిక గౌరి, ఎంపీడీఓ స్వరూపారాణి, తహసీల్దార్ ఆదిలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

సంపూర్ణ ఆరోగ్యానికే సురక్ష..

పూసపాటిరేగ: వివిధ రకాల వ్యాధులు, దీర్ఘకాలిక రోగాలతో ఇబ్బంది పడుతున్న పేదలకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదిస్తుందని ఎంపీడీఓ ఎం.రాధిక అన్నారు. మండలంలోని సీహెచ్ అగ్రహారంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా వివిధ రుగ్మతలతో బాధపడుతున్న 580 మందినీ వైద్యులు పరీక్షించి మందులు అందజేశారు. అనంతరం ఎంపీడీఓ రాధిక మాట్లాడుతూ, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో ప్రజలు ఉపశమనం పొందాలని సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పి. అప్పలనాయుడు, వైస్ ఎంపీపీ ఎస్. సత్యనారాయణరాజు, తహసీల్దార్ ఇ.భాస్కరరావు, సీడీపీఓ ఎస్తేరురాణి, ఈఓపీఆర్‌డీ శ్రీనివాసరావు, సర్పంచ్ కొత్తకోట శ్రీరాములు, ప్రజాప్రతినిధులు మహంతి శ్రీనివాసరావు, మహంతి జనార్దనరావు, దాడిశెట్టి త్రినాథరావు, పిన్నింటి ఎల్లంనాయుడు, బొద్దు ఎల్లాజీ, తదితరులు పాల్గొన్నారు.



డెంకాడ: చింతలవలసలో రోగులకు మందులు అందజేస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు



విజయనగరం రూరల్: రోగులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

శిబిరానికి స్పందన

విజయనగరం రూరల్: మండలంలోని గుంకలాంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. ఈ శిబిరంలో సుమారు వెయ్యి మందికి పైగా రోగులు వైద్యసేవలు పొందారు. ఈ కార్యక్రమానికి హాజరైన మండల ప్రత్యేకాధికారిణి అరుణకుమారి, తహసీల్దార్ కోరాడ శ్రీనివాసరావు, సర్పంచ్ కునుకు నాగరాజు మాట్లాడుతూ, రోగులకు 14 రకాల వైద్య పరీక్షలు నిర్వహించి 116 రకాల మందులు ఉచితంగా అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో రాకోడు పీహెచ్‌సీ వైద్యాధికారి ఎం.జగదీష్, డాక్టర్ శ్రావణి, వైద్యసిబ్బంది, మండల శాఖ అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటర్నేషనల్ గ్రూప్ ఫెస్ట్‌కు మున్నా అకాడమీ విద్యార్థులు

విజయనగరం టౌన్: మున్నా మైఖేల్ డ్యాన్స్ అకాడమీకి చెందిన విద్యార్థులు వంశిక సింగ్, దర్శన్‌సురానా, మల్లిరెడ్డి, ప్రదీప్‌కుమార్ ఈ ఏడాది నవంబరు 18, 19 తేదీల్లో శ్రీలంక రాజధాని కొలంబోలో జరగబోయే ఇంటర్నేషనల్ గ్రూప్ ఫెస్ట్‌కు ఎంపికైనట్లు అకాడమీ నిర్వాహకుడు మున్నా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్నేషనల్ లెవెల్‌లో అర్హత సాధించడం పట్ల కుటుంబ సభ్యులు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

సేవ చేయడం గొప్ప స్వభావం

- ఎంవీజీఆర్ ఇంజినీరింగ్ కళాశాల అడ్మినిస్ట్రేటివ్ డీన్ రంగరాజు



నోట్ పుస్తకాలు అందుకున్న విద్యార్థులతో ఎంవీజీఆర్ ఇంజినీరింగ్ కళాశాల అధ్యాపకులు,ఎఫ్‌వైఎఫ్‌పీ విద్యార్థులు

డెంకాడ: సమాజానికి సేవ చేయడం సమీకృత స్వభావానికి గొప్ప సంకేతమని చింతలవలస ఎంవీజీఆర్ ఇంజినీరింగ్ కళాశాల అడ్మినిస్ట్రేటివ్ డీన్ పి.రంగరాజు అన్నారు. చింతలవలస ఎంవీజీఆర్ ఇంజినీరింగ్ కళాశాల ఎఫ్‌వైఎఫ్‌పీ వలంటీర్లు కళాశాలలో వివిధ వనరులను ఉపయోగించి పుస్తకాలను సేకరించి, కొత్త పుస్తకాల కోసం రీసైక్లింగ్ చేసి కితాబ్ పథకంలో భాగంగా నోట్ పుస్తకాలను సమకూర్చారు. 'సర్వ్ ది నీడ్ అండ్ సర్వ్ ది కాజ్' అనే నినాదంతో కొత్త నోట్ పుస్తకాలను అందించారు. దీనిలో భాగంగా మండలంలోని చింతలవలస, గుండాలపేట, బొడ్డవలస, ఆకులపేట, చిట్టిగుకంలాం విజయనగరం మండలంలోని చెల్లూరు, రీమాపేట, మహరాజా హైస్కూల్, ముడిదాం గ్రామాల్లో ఉన్న ప్రభుత్వం పాఠశాలలకు చెందిన విద్యార్థులకు 15 వందల నోట్ పుస్తకాలను, ఇతన స్టేషనరీని ఎంవీజీఆర్ ఇంజినీరింగ్ కళాశాల అడ్మినిస్ట్రేటివ్ డీన్ రంగరాజు చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో డీన్ ఎస్.మోహన్‌కుమార్, ఎంఆర్ హైస్కూల్ ప్రిన్సిపాల్ జీవీఎస్ఎస్ సుబ్బారావు, ప్రొఫెసర్ జి.ఆంజనేయులు, సుధాన్సు బెహరా, ఎఫ్‌వైఎఫ్‌పీ పూర్వ విద్యార్థులు కె.ఉత్తేజ్, బి.మనోహర్, స్రవంతి, కోఆర్డినేటర్ సుగంద్ , వలంటీర్లు పాల్గొన్నారు.